# అబద్ధాలతో కూడిన బడ్జెట్ ప్రసంగం

- ప్రభుత్వ విద్యా రంగం పట్ల కేంద్రానికి చిత్తశుద్ధి లేదు
- సగం బడ్జెట్లోనూ 6 శాతం మాత్రమే విద్యారంగానికి
- దేశ జీడీపీ లో 20 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలి.
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరభద్రం



**కొత్తగూడెం, ఫిబ్రవరి01(కెరటం ప్రతినిధి)**

దేశంలో మధ్యంతర బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విద్యారంగం గూర్చి అబద్ధాలు మాట్లాడారని ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ అభిప్రాయపడుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యకు సంబంధిత ఉత్పత్తులపై 18 శాతం జీఎస్టీ నుండి ప్రభుత్వం 5 శాతానికి తగ్గించిందని, తాము ఆయా వస్తువులపై జీఎస్టీ ఎత్తివేయాలని కోరుతున్నామని అన్నారు. మంత్రి ప్రసంగంలో ఉన్నత విద్యారంగంలో విద్యార్థినీల గ్రాస్ ఎన్రోల్మెంట్ 28% పెరిగిందనీ, సైన్స్,టెక్నాలజీ, ఇంజనీరింగ్, మెడికల్ విభాగాల్లో విద్యార్థినీల చేరిక 43% శాతంగా నమోదైందనీ ఇదే ప్రపంచంలో అత్యుత్తమమైనదనీ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తమ ప్రభుత్వం విద్యార్థినీల చదువుల పట్ల అంకిత భావంతో లింగ సమానత్వం కోసం పనిచేస్తుందనడం ఒట్టి బూటకపు మాటలు అని తెలిపారు. 2014లో బిజెపి అధికారం చేపట్టిన నాటినుండి విద్యార్థినీలు చదువులకు దూరమయ్యారని, బిజెపి ప్రభుత్వానికి విద్యార్థినీల చదువుల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కేంద్ర విశ్వవిద్యాలయాల్లో, కేంద్రీయ విద్యాలయాల్లో నవోదయాల్లో విద్యార్థినీల చదువుల కోసం ప్రభుత్వం ఏమి చేసిందన్నారు. కేంద్ర విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కొరత ఉందని, ప్రతి ఏటా విద్యార్థినీల డ్రాపౌట్స్ సంఖ్య గణనీయంగా పెరిగిందనీ అన్నారు. దేశంలో స్కిల్ ఇండియాలో భాగంగా 1.4 కోట్ల మంది యువతను నైపుణ్యం కలిగిన యువతగా తీర్చిదిద్దామని చెబుతున్న ప్రభుత్వం దేశంలో ఎంతమంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారో చెప్పాలన్నారు. నూతన మెడికల్ కళాశాలలుఏర్పాటు చేస్తున్నట్లు చెబుతున్న ప్రభుత్వం 2019లో నేషనల్ మెడికల్ కమీషన్ లో అనేక మార్పులను చేస్తూ తీసుకొచ్చిన చట్టం విద్యార్థులకు ఉరితాడుగా మారిందన్నారు. నూతన ఉన్నత విద్యాసంస్థలు, ఐటిఐలు,ఐఐటీలు, మెడికల్ కళాశాలలు,ఐఐఎం లు,ఎయిమ్స్ కళాశాలలు, ఏర్పాటు చేసినప్పటికీ ఆయా విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలను కల్పనకు నిధులు కేటాయించాలడం లేదన్నారు. 390 కి పైగా ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతులిచ్చి ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేశారన్నారు. నూతన జాతీయ విధానం ద్వారా రాష్ట్రాల హక్కులను లాక్కొని విద్య పై కేంద్రం పూర్తి స్థాయి నియంత్రణ కోసం ప్రయత్నిస్తోందన్నారు. ఇటువంటి చర్యలను ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని కోరారు.

# రేపు బిఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం

- హాజరుకానున్న పలువురి ప్రముఖులు
- ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొని జయప్రదం చేయండి
- బిఆర్ఎస్ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ

**కొత్తగూడెం, ఫిబ్రవరి01(కెరటం ప్రతినిధి)**



రేపు కొత్తగూడెంలోని ఎల్ఐసి ఆఫీస్ పక్కన ఉన్న జిల్లా పార్టీ కార్యాల యంలో ఉదయం 10 గంటలకు జరగనున్న నియోజకవర్గ స్థాయి పార్లమెంట్ ఎన్నికల సన్నాహాక సమావేశాన్ని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ కోరారు. కొత్తగూడెం మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఖమ్మం ఎంపి నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, ఖమ్మం అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు హాజరుకానున్నారని తెలిపారు. ఈ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండలం ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘ నాయకులు, నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాయకత్వం కార్యకర్తలు ఏ విధంగా ముందుకు వెళ్లాలో రాష్ట్ర స్థాయి నాయకులు కార్యకర్తలకు వివరిస్తారని, పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా గులాబీ సైన్యం కృషి చేసే విధంగా జరిగే సన్నాహా సమావేశాన్ని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ కోరారు.

# తెలంగాణ ప్రజలకు కేంద్ర బడ్జెట్ ద్రోహం

**కొత్తగూడెం, ఫిబ్రవరి01(కెరటం ప్రతినిధి)**



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన ఓటాన్ అన్ అకౌంట్ బడ్జెల్‌లో తెలంగాణకు మొండి చెయ్యి చూపిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ విభజన సందర్భంగా పొందు పర్చిన బయ్యారం ఉక్కు ప్యాక్టరీ ఊసే లేదని పేర్కొన్నారు. వరంగల్ కోచ్ ప్యాక్టరీని ప్రారంభించ కుండా యాక్సిల్ అండ్ వీల్ అనే పరిశ్రమను స్థాపిస్తామని చెప్పి కండి తుడుపు చర్యలకు ప్రయత్నిస్తున్నారని, వాటికి నిధులు కేటాయించలేదని అన్నారు. కాళేశ్వరానికి జాతీయ హెూదా ప్రకటించలేదని, ఇప్పుడు పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్రం నిధులు ప్రకటించకపోవడంతో తెలంగాణ పట్ల కేంద్రం చిన్నచూపు చూపుతున్నదని వారన్నారు. కేంద్రం తీసుకొచ్చిన పంటల మద్దతు ధర గ్యారెంటీ చట్టం, విద్యుత్ సవరణ చట్టం-2022 రద్దు, రుణమాఫీ తదితర అంశాల పట్ల ఢిల్లీలో 13 నెలల పాటు ఆందోళన చేసిన రైతులకు తాత్కాలిక ఉపశమనం కల్పించి నేడు బడ్జెట్‌లో వారికి సంబంధించిన కేటాయింపు లేకపోవడం నమ్మించి మోసం చేయడమే అవుతున్నదని కూనంనేని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పంటల బీమా పథకం ఉన్నా సామాన్యరైతులకు చేరడం లేదని, దానికి కూడా బడ్జెట్‌లో కోత విధించారని అన్నారు. పేదరికం నుండి 250 మిలియన్ల ప్రజలను తీసుకొచ్చామని చెప్పడం హాస్యాస్పదమని, పదేళ్ళలో ఒక ఇళ్ళు కూడా ఇవ్వని కేంద్రం నేడు ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో అర్హులైన వారందరికి ఇండ్ల కట్టుకోవడానికి ఆర్థిక సహాయం చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉన్నదని అన్నారు. స్వయం సహాయక మహిళలకు సహాయం చేయలేదని కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇది ముమ్మాటికి ఎన్నికల బడ్జెట్‌గానే ఉన్నదని వారన్నారు.

**వైరుధ్యాల బడ్జెట్:** ఒకవైపు 2041 వరకు పేదరికం కనపడకుండా చేస్తామని ప్రగల్భాలు పలికిన కేంద్రం తాజా బడ్జెట్‌లో దానికి విరుద్ధంగా వ్యవహరించిందని సాంబశివరావు అన్నారు. గతంలో కార్పోరేట్ ట్యాక్సీలు భారీ తగ్గించి, వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా అదే విధానాన్ని అవలంభిస్తున్నారని అన్నారు. పేద, మధ్యతరగతి ఇచ్చే సబ్సిడీలను భారీగా కోత విధించారని విమర్శించారు. గత బడ్జెట్‌లో ఆహార, ఎరువులు, పెట్రోలియం సబ్సిడీలో 4.13 లక్షల కోట్లు కేటాయించగా వచ్చే బడ్జెట్‌లో 3.70 లక్షల కోట్లు మాత్రమే కేటాయించడమేంటే రూ. 43 వేల కోట్లు కోత విధించారని మండిపడ్డారు. పేదరికం తగ్గించడమంటే ఇదేనా అని నిలదీశారు. రెండేళ్ళ క్రింద ఉపాధి హామీ పథకానికి రూ. 90,860 కోట్లు కేటాయించి, వచ్చే రూ. 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. అప్పులు సైతం విపరీతంగా పెరిగాయని, భారతదేశ అప్పులు రూ. 168.3 లక్షల కోట్లకు చేరుకుంటుందని, గత బడ్జెట్ కంటే 16 లక్షల కోట్లు అధికమని అన్నారు. ఒకవైపు ఎన్నడూ లేని విధంగా ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత రేటు పెరుగుతుంటే అందుకు విరుగుడు చర్యలు కాకుండా సబ్సిడీలపై, ఉపాధి హామీపై కోత విధించడమంటే వైరుధ్యాల బడ్జెట్ అన్నారు.



# 16న 'గ్రామీణ బంద్'

**కొత్తగూడెం, ఫిబ్రవరి01(కెరటం ప్రతినిధి)**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 26న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా రైతులు గ్రామీణ బంద్ చేపట్టాలని సిపిఐ, సిపిఎం, న్యూ డెమోక్రసీ, ప్రజాపంథా పార్టీల అనుబంధ రైతు సంఘాలతో ఏర్పాటైన సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. గురువారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవం నందు జరిగిన విలేకర్ల సమావేశంలో నాయకులు కాసాని ఐలయ్య, సలిగంటి శ్రీనివాస్, ముద్దా బిక్షం, అమర్లపూడి రాము, అన్నవరపు సత్యనారాయణ మాట్లాడారు. చారిత్రాత్మక రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వక హామీ ఇచ్చి ఆ హామీని అమలుచేయకపోగా వ్యవసాయరంగాన్ని, సహకార రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకుందని, రైతులపై పెట్టన కేసులు ఇప్పటివరకు ఉపసంహరించలేదని, మృతి చెందిన 750 రైతుకుటుంబాలకు పరిహారం అందించలేదని ఆరోపించారు. ఉపా చట్టం పేరుతో రైతు నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, వామపక్షాల పోరాటంతో వచ్చిన ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే కుట్రలు చేస్తున్నారని, బడ్జెట్లులో కోతలు విధిస్తూ వ్యవసాయ రంగాన్ని అదోగతిపాలు చేస్తున్నారని విమర్శించారు. ఎస్ఎఫ్సి, సిసిఐ, నాపెడ్ సంస్థలను ఎత్తివేసేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు. ఇలాంటి పరిస్థితిలో రైతాంగానికి సంబందించిన 18 డిమాండ్లు పేర్కొంటూ 16న జరిగే గ్రామీణ బందులో రైతాంగం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. విలేకర్ల సమావేశంలో రైతు సంఘాల నాయకులు బుర్ర వెంకన్న, కొండబోయిన వెంకటేశ్వర్లు, కల్లూరి కిశోర్, నాయిని రాజు, బానోత్ ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులు వెంటనే చేపట్టాలి

- బీజేపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు
- మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్‌కి వినతి



**కొత్తగూడెం, ఫిబ్రవరి01(కెరటం ప్రతినిధి)**

బీజేపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పారిశుధ్య సమస్యలపై ఈ రోజు పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది అనంతరం పానిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు పాల్వంచ పట్టణంలోని 24 వార్డుల్లో సుమారు 60 కాలనీలు ఉన్నాయని, చాల ప్రాంతాలల్లో పారిశుధ్య పనులు జరగటం లేదని అన్నారు. పాల్వంచ పారిశ్రామిక ప్రాంతం కావడంతో రోజురోజుకు పట్టణం విస్తరించుకుంటుంది అని, జనాభా పెరుగుదల తోటి పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలు నూతన కాలనీలు ఏర్పడ్డాయి అని, కానీ పాల్వంచ పట్టణానికి సరిపడ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు లేకపోవడంతో పాల్వంచ పట్టణంలో కోట్ల రూపాయలతో నిర్మించిన రోడ్లు డ్రైయిన్‌లు కొద్దీ రోజులకే పాడౌతున్నాయి అని అన్నారు. ముఖ్యంగా పాల్వంచలోని అన్ని ప్రాంతాలకు చెందిన డ్రైయిన్‌లు మట్టితో నిండి పోయివున్నాయి అని పాల్వంచ ప్రధాన జాతీయ రహదారికి రెండు వైపుల ఉన్న కాలనీల్లో, మార్కెట్ ఏరియాల్లో మున్సిపల్ సిబ్బంది రోజు పారిశుధ్య పనులు చేస్తున్నారు తప్ప పాల్వంచలోని అన్ని ఏరియాల్లోని మురికి కాలువలు మట్టితో నిండి ఉన్న వాటిని పట్టించుకోవడం లేదు దానివలన స్లామ్ ఏరియాల్లో కాలువల్లో మట్టి నీరు నిల్వ ఉండటంతో పందులు, దోమల బెడద విపరీతంగా ఉందిని వాటివలన ప్రజలు జబ్బుల పాలు అవుతున్నారు అని అన్నారు. కనుక తక్షణమే పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీ లలో ఉన్న డ్రైయిన్‌లు శుభ్రం చేసి బ్లీచింగ్ చలించాలని కోరుతున్నాము. అదేవిధంగా లక్షల రూపాయలు పెట్టి ప్రభుత్వం పాల్వంచ మున్సిపాలిటీకి కొనిచ్చిన రోడ్లు శుభ్రం చేసే మిషిన్‌తో పాల్వంచ జాతీయ రహదారి మాత్రమే శుభ్రం చేస్తున్నారు. దమ్మపేట సెంటర్ నుండి శ్రీనివాస కాలనీ మలుపు వరకు ఉన్న డబుల్ రోడ్డు కూడ శుభ్రం చెయ్యాలని కోరుతున్నాము. పాల్వంచలో అన్ని ప్రాంతాలల్లో పారిశుధ్య పనులు జరగాలంటే పారిశుధ్య కార్మికుల సంఖ్య కూడ పెరగాల్సిన అవసరం ఉంది అన్నారు. జిల్లా కలెక్టర్ దృష్టికి, రాష్ట్ర మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పాల్వంచ పారిశుధ్య విభాగంలో పని చేస్తున్న కార్మికుల సంఖ్య పెంచాల్సిందిగా కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు మనుపురి ప్రభాకర్, గంధం ప్రసాద్ గౌడ్, లట్టి మురళి, మాలోత్ ప్రశాంత్ నాయక్, బత్తుల వెంకటేశ్వర్లు, గంధమల్ల కిరణ్ గౌడ్, అశోక్, విజయ్, రామి నాయుడు, రాము, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అసమానతలకు ఆజ్యంపోసిన బడ్జెట్

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**



**కొత్తగూడెం, ఫిబ్రవరి01(కెరటం ప్రతినిధి)**

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆర్థిక అసమానతలకు ఆజ్యంపోసే విదంగా ఉందని, ఈ బడ్జెట్లో ఆర్థిక అసమానతలను పరిష్కరించేందుకు ఈ బడ్జెట్ ద్వారా ఎలాంటి ప్రయత్నం జరగలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పేర్కొన్నారు. గురువారం పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టి మధ్యంతర బడ్జెట్పై సాబీర్ పాషా స్పందిస్తూ బడ్జెట్లో ప్రత్యేకత ఏమి లేదని, మెరుగైన భవిష్యత్తుకు సంబందించిన ఎలాంటి వాగ్దానాలు లేవని, వచ్చే పూర్తి బడ్జెట్టులోనైనా వీటిపై కేంద్రం దృష్టి సారించాలన్నారు. ఉద్యోగాలు సృష్టించే ప్రయత్నం ఈ బడ్జెట్టులో లేకపోవడం వాళ్ళ యువత నిరాశ చెందుతున్నారని, ద్రవ్యోల్బణం ఎదుర్కోవడానికి, భవిష్యత్తు నిర్మించడానికి ఎలాంటి ప్రణాళిక లేదని విమర్శించారు. ఈ బడ్జెట్ కేవలం పారిశ్రామిక వేత్తలకు, కార్పొరేట్ శక్తులకు సంతోషకరమైన బడ్జెట్ మాత్రమేనని, పేద, మధ్యతరగని వర్గాలకు, యువతకు ఎలాంటి ప్రయోజనం లేని బడ్జెట్ అని పేర్కొన్నారు.

## 29 రూపాయలకే భారత్ రైస్ పథకం అద్భుతం

- పేద, మధ్యతరగతి వర్గాల అభ్యున్నతే దేయంగా కేంద్ర బడ్జెట్
- బిజెపి జిల్లా అధ్యక్షులు కె.వి. రంగాకిరణ్



**కొత్తగూడెం, ఫిబ్రవరి01(కెరటం ప్రతినిధి)**

దేశంలోని పేదలు, మధ్యతరగతి వర్గాల అభివృద్దే దేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే.వి రంగా కిరణ్ అన్నారు. ఈరోజు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా అన్ని వర్గాలకు, అన్ని రంగాలకు, మౌలిక సదుపాయాలకు కల్పనకు పెద్దపీట వేశారని అన్నారు. ముఖ్యంగా దేశంలో అత్యధికంగా ఉన్నటువంటి పేదలను దృష్టిలో పెట్టుకొని సబ్సిడీతో 29 రూపాయలకే భారత్ రైస్ పేరుతో బియ్యాన్ని అందించడం చాలా సంతోషకరమని అన్నారు. గత పది సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మహిళలకు ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడం జరిగిందని అదేవిధంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద అనేక మంది పేదలకు ఇల్లు నిర్మించుకున్నారని అన్నారు. నరేంద్ర మోడీ సారధ్యంలో చేపట్టిన సంస్కరణ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, వచ్చే ఐదేళ్లు అభివృద్ధికి స్వర్ణ యుగంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.







# క్రీడాకారులకు నూకల ప్రోత్సాహం

- వారం రోజులుగా ఎన్విఆర్ క్రికెట్ కప్ సూపర్ సెవెన్-2024 సీజన్-1
- పూర్తి సహాయ సహకారాలు అందించిన పాల్వంచ పట్టణ అధ్యక్షులు రంగారావు
- విజేతలకు బహుమతులు అందజేసిన పలువుర ప్రముఖులు




**పాల్వంచ, ఫిబ్రవరి01(కెరటం ప్రతినిధి)**

గ్రామీణ స్థాయి క్రీడాకారులకు చేయూతనిచ్చేలా పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు కృషి చేస్తున్నారు. గురువారం పాల్వంచ పట్టణంలోని కాంట్రాక్టర్స్ కాలనీలోని క్రీడా మైదానంలో గత వారం రోజులుగా ఎన్విఆర్ క్రికెట్ కప్ సూపర్ సెవెన్-2024 సీజన్-1 ఆధ్వర్యంలో యంగ్ బాయ్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. మొదటిరోజు పాల్వంచ పట్టణ ఎస్ఐ రాము ప్రారంభించగా క్రీడాకారులు ఉత్సాహంగా ఆడి తమ ప్రతిభను చాటారు. గురువారం టోర్నమెంట్ చివరి రోజు పోటీలలో గెలుపొందిన విజేతలు ఆచార్య-7 విన్నర్స్‌గా నిలిచి వారికి ప్రైజ్ మనీ రూ.30 వేలు నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు ఎస్.జె.కె.అహ్మద్, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ నాయకులు కొమ్రాజు విజయ్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం రన్నర్స్‌గా నిలిచిన ఈగల్ -7 పాల్వంచ టీంకి ములకలపల్లి ఆర్ఐ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ నాయకులు ఓలపల్లి రాంబాబు ప్రైజ్ మనీ రూ.10వేలతో గెలుపొందిన టీంలకు నగదుతో పాటు ట్రోఫీలో అందజేశారు.




ఈ సందర్భంగా నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె.అహ్మద్ మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం పాల్వంచ పట్టణ కాంగ్రెస్ యువజన నాయకులు కొమ్రాజు విజయ్ మాట్లాడుతూ ఈ పోటీలకు పూర్తి సహకారాలు అందించిన పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ఆయన శుభాకాంక్షలు తెలిపి మరెన్నో విజయాలు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్కార్, అభి తేజు, రేగడి అభిరామ్, తాజ్, ఎస్కే అమీర్, నిఖిల్, హేమంత్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన పంచాయతీ సెక్రటరీల బృందం

**కొత్తగూడెం, ఫిబ్రవరి01(కెరటం ప్రతినిధి)**

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తెలంగాణ హైకోర్టు వారి సూచనల మేరకు జిల్లా పంచాయతీ అధికారి భద్రాద్రి కొత్తగూడెం, డివిజనల్ పంచాయతీ అధికారి కొత్తగూడెం ఆదేశానుసారం నందా తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి కోర్టు కేసు వివాదంలో ఉన్న కర్రి కోటేశ్వరరావు, మాలోత్ శ్రీను వివాదాస్పద స్థలం నందు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఇట్టి సర్వే కొరకు గ్రామపంచాయతీ





కార్యదర్శులు మూడు బృందాలుగా విడిపోయి ఒక్కొక్క బృందానికి ఇద్దరు సెక్రటరీలు ఒక గుమస్తా స్థానికుల ఆధారంగా మొత్తము 14 ఎకరాల 8 గంటల మొత్తం స్థలాన్ని కూడా ఇండ్ల నిర్మాణము, సింగిల్ గది నిర్మాణము ఖాళీ ప్రదేశాలను గుర్తించి సర్వే చేసి నిర్దేశించిన ఫార్మాట్ నందు వాటి వివరములను నింపటం జరిగినది. దీనికి సంబంధించిన ఫోటోగ్రఫీ మరియు డాక్యుమెంట్లు అన్నిటిని కూడా సేకరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమం తాసిల్దార్ పానేం కృష్ణ ఎంపీ ఓ గుంటి సత్యనారాయణ ఆర్ ఐ మంగ్యా, సర్వేయర్ గారి నేతృత్వంలో పంచాయతీ కార్యదర్శులు కే సత్యనారాయణ భాష హనుమంతు ఎన్ సి హెచ్ రఘు జర్పుల రవికుమార్ కుర్ర కార్తీక్ ఉపేందర్ మరియు గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ అయినటువంటి శ్రీకాంత్ అశోక్ కిషోర్ సురేష్ నేతృత్వంలో ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగినది. ఇట్టి సేకరించిన సమాచారం మొత్తాన్ని కూడా చుంచుపల్లి తాసిల్దార్ నేతృత్వంలో షీల్డ్ కవర్లో జిల్లా కలెక్టర్‌కి సమర్పించడం జరుగుతుంది.



## ఐఎన్టీయూసీ కొత్త కమిటీల రద్దు ప్రకటనలు అవాస్తవం

- కమిటీల రద్దు ప్రకటనలను పూర్తిగా ఖండిస్తున్నాం
- ఐఎన్టియుసి నేషనల్ సెక్రెటరీ జనప్రసాద్
- విలేకరుల సమావేశంలో కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ ముఖ్య నాయకులు..

**కొత్తగూడెం, ఫిబ్రవరి01(కెరటం ప్రతినిధి)**

సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నాలుగు ఏరియాలలో ఐఎన్టియుసి కార్మిక సంఘం ఘనవిజయం సాధించింది. ఈ విజయంలో ఐఎన్టీయూసీ పాత, కొత్త కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో విజయకేతనం ఎగరవేశారు. కార్మిక సంఘాన్ని విజయ బావుటాలో కీలక భూమి పోషించిన ప్రతి ఒక్కరికి న్యాయం చేశామని.. కొందరు వ్యక్తులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం కార్మిక సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి చేస్తున్న వారి కుట్రలో భాగంగా కొత్తగా ప్రకటించిన కమిటీలను రద్దు చేస్తున్నట్టు అసత్య ప్రచారాలను పూర్తిగా ఖండిస్తున్నాము. ఇలాంటి ఆరోపణలు అసత్య ప్రచారాలు పునరావృతం అయితే కనుక వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఐఎన్టీయూసీ నేషనల్ సెక్రెటరీ జనప్రసాద్ హెచ్చరించారు.. ఇలాంటి చౌకబారు అసత్య ప్రచారాలు, ప్రకటనలు మానుకోవాలని కార్మికుల పక్షాన నిలబడే నాయకుడిని నాయకత్వం బాధ్యులను నియమించిందని. ప్రతి నిత్యం కార్మికుల పక్షాన నిలబడి, కార్మికుల సమస్యలను తన సమస్యలుగా భావించి సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లే నాయకుల పక్షాన ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా కార్మిక నాయకులు బాధ్యులకు మాపూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు సింగరేణి సంస్థలో ఐఎన్టియుసి కార్మిక సంఘాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్క కార్మికుడు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిలక రాజయ్య, చెరిపెల్లి నాగరాజు, నటరాజ్, గోపు కుమార్, విప్లవరెడ్డి, విజేందర్ ,సకినాల సమ్మయ్య, జెల్లీ కిరణ్,మోహన్ రెడ్డి, గోల్కొండ నవీన్, పోచం శ్రీనివాస్ ,వెజ్జాల శ్రీనివాస్, రాజశేఖర్,రమాకాంత్, జె. రవి, కుంచెం వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, ఆనంద్, నరేష్ టీఎస్, శంకర్, మోహన్ రావు ,ఓంప్రకాష్, అశోక్ ,ప్రేమ్, పొన్నాల కృష్ణమూర్తి, భరత్, భాను, మధుసూదన్ కోటేశ్వరరావు, రమేష్, ముత్తయ్య, స్వామి, నరసింహారావు,పాషా ,తదితరులు పాల్గొన్నారు.





## హైదరాబాద్ చాప్టర్ చైర్‌పర్సన్‌గా హిమ విద్యా సనగవరపు

**హైదరాబాద్, ఫిబ్రవరి01(కెరటం ప్రతినిధి)**

ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా - హైదరాబాద్ చాప్టర్ మేనేజింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా సీఎంఏ హిమ విద్యా సనగవరపు ఎన్నికయ్యారు. హైదరాబాదులోని హిమాయత్ నగర్ సీఎంఏ భవన్లో మంగళవారం ఈ ఎన్నిక నిర్వహించారు. ఆమెకు పేరోల్‌తో సహా ఫైనాన్షియల్ అకౌంటింగ్, కాస్టింగ్, టాక్సేషన్ పై రెండు దశాబ్దాల అనుభవం ఉంది. వివిధ సంస్థలు స్వతంత్రంగా నిర్వహించే అంతర్గత ఆడిట్‌లు, హెచ్ఆర్ ఆడిట్‌లలో నైపుణ్యం కలదు. గత పదేళ్లుగా ప్రాక్టీస్ కాస్ట్ అకౌంటెంట్‌గా ఉన్నారు. ఎన్జీవోలలో చురుకుగా పాల్గొంటున్నారు.

ఇతర ఆఫీస్ బేరర్లుగా వైస్ చైర్‌పర్సన్‌గా సీఎంఏ లావణ్య కందూరి, కార్యదర్శిగా సీఎంఏ ఖాజా జలాల్ ఉద్దీన్, కోశాధికారిగా సీఎంఏ డీ వెంకట రామ్ బాబు, మేనేజింగ్ కమిటీ సభ్యులుగా సీఎంఏ సీఎస్ కీర్తి అగర్వాల్, సీఎంఏ ఎన్ గణేష్, సీఎంఏ ముసునూరి బాల కృష్ణ, సీఎంఏ ఎల్ ఎన్ శృతి కనిగల్పుల, సీఎంఏ ఈవీ ఉషా రాణి ఎన్నికయ్యారు.